

నాటుసారా స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర - సోంపేట: ఏపీ ఎన్‌ఫోర్స్‌మెంట్ శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో సోంపేట, మందస మండలాల్లో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.బేబీ తెలిపారు. ఈ దాడుల్లో రెండు కేసులు నమోదు చేసి ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి నుంచి 18.2 లీటర్ల నాటుసారా సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. అలాగే సోంపేట ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో కంచిలి మండలంలో బెల్ట్‌షాపులపై దాడులు చేసి ఒక కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బైరిపురం జంక్షన్‌లో మద్యం విక్రయిస్తున్న దుకాణంపై దాడి చేసి 9 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.

ఆఫ్‌షోర్ ప్రాజెక్టుపై కూటమి చిన్నచూపు

సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

విశాలాంధ్ర - పలాస: మండలం రేగులపాడు వద్ద నిర్మిస్తున్న ఆఫ్ షోర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ పనులకు కూటమి ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేవలం 35 కోట్ల రూపాయలు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అన్నారు. బుధవారం కాశీబుగ్గ సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటరమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిందని, ఈ బడ్జెట్ కేవలం రాజకీయ ప్రచారానికే పరిమితం అయిందని విమర్శించారు. సామాన్యులు, రైతులు, మధ్య తరగతి, కార్మికులు, కర్షకులకు ఎటువంటి ఉపయోగం లేదని అన్నారు. ముఖ్యంగా ఆఫ్ షోర్ రిజర్వాయర్ కోసం ప్రకటించిన నిధులు 35 కోట్ల రూపాయలు ఇప్పటికే ఆ ప్రాజెక్టు కింద పని చేసిన కాంట్రాక్టర్లు సబ్ కాంట్రాక్టర్లు, నిర్వాసితులకు చెల్లించాల్సిన బకాయిలు, 2015 భూ సేకరణ చట్టం ప్రకారం ఈ నిధులు ఎందుకు పనికిరావని ఆ ప్రాంతంలో ఉన్న రైతులు ప్రజలు అంటున్నారని అన్నారు. ఇప్పటికే ఆఫ్‌షోర్ పనులకు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసి రెండు దశాబ్దాలు పూర్తయినప్పటికీ పనులు 10 శాతం కూడా పూర్తి కాలేదని అన్నారు. గతంలో మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర్ శివాజీ చేసిన పోరాటం ద్వారా నిధులు మంజూరు చేసినప్పటికీ కూడా ప్రాజెక్ట్ అసంపూర్తిగా ఉండిపోయిందన్నారు. గౌతు శివాజీ వారసురాలుగా శిరీష ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తారని ప్రజలు నమ్ముతున్నారని, ప్రాజెక్ట్‌కు కావాల్సిన పూర్తి స్థాయిలో నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి ఈ ప్రాజెక్ట్ కింద ఉన్న ప్రజలకు సాగు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చాపర వేణుగోపాల్, సిహెచ్ రవి పాల్గొన్నారు.

కామ్రేడ్ రామస్వామి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - నరసన్నపేట: మండల సి.పి.ఐ కార్యకర్త, కామ్రేడ్ పిండి రామస్వామి సేవలు చిరస్మరణీయమని సి.పి.ఐ జిల్లా నాయకులు బలగ శ్రీరామమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని జమ్ము పంచాయితీ గడ్డెయ్యపేట గ్రామంలో కామ్రేడ్ రామస్వామి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి చిత్రపటానికి బలగ శ్రీరామమూర్తి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో సీపీఐ బలోపేతానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు, జి.రామకృష్ణ, సీపీఐ మండల ప్రతినిధులు, నిమ్మాడ కృష్ణ, దానసూరి నారాయణ, ఎం.కృష్ణ, పి.రాము, పి.ధనలక్ష్మి, ఎం.చిన్నారావు, జి.వెంకటస్వామి, పి.సింహాచలం, పి.స్వాతి తదితరులు పాల్గొన్నారు.

వెలుగు కార్యాలయంలో ఉల్లాస్

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట: మండల వెలుగు కార్యాలయంలో సమాజంలో నిరుపేద జీవితకాల అభ్యసన, అవగాహనపై (ఉల్లాస్) మండల స్థాయి శిక్షణ కార్యక్రమం జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ప్రతీ ఒక్కరూ చదువుకోవాలని అదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం రవిరాజ్, గ్రామైక్య సంఘం, స్వయం శక్తి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొర్లాంలో రైళ్లు నిలుపుదలకు కేంద్ర మంత్రికి లేఖ

విశాలాంధ్ర - సోంపేట: సోంపేట మండలం కొర్లాం వద్ద బారువ రైల్వే స్టేషన్‌లో రైళ్లు నిలుపుదల చేయాలని కోరుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాసినట్లు బారువ రైల్వేస్టేషన్ రైళ్ల సాధన కమిటీ తరపున అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాంబుడ్డి గణపతి, ప్రధాన కార్యదర్శి రత్నాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అవసరమైన బ్రహ్మపుర-విశాఖ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్, బ్రహ్మపుర-విశాఖపట్నం పాసింజర్, భువనేశ్వర్-విశాఖ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్, పూరి-గుణుపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను బారువలో నిలుపుదల చేయాలని కోరారు. ఈ మేరకు ఖుర్దా డివిజనల్ అధికారులకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

కళ్యాణి స్కూల్లో క్రీడా పోటీలు

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటి కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాణి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు కోకో, కబాడీ, రన్నింగ్, మ్యూజికల్ చైర్ వంటి క్రీడలు క్రీడలు నిర్వహించడం జరిగిందని గురువారం జరిగే బాలల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిందు మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

విశాలాంధ్ర-నందిగాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచులకు గురువారం శిక్షణ ఇవ్వనున్నట్టు ఎంపీడీఓ రాజారావు తెలిపారు. గురువారం ఉదయం 9:30 నుండి సర్పంచులంతా హాజరు కావాలని కోరారు.

విత్తనోత్పత్తితో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: రైతుస్థాయిలో విత్తనోత్పత్తి సర్వత్రా శ్రేయస్కరమని, తద్వారా ఉత్తమ దిగుబడులు సాధించుకోవాలని సంతబొమ్మాళి మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు రైతులకు పిలుపునిచ్చారు. మండలంలోని మలగాం, పాలతలగం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు. శాస్త్రవేత్తల సిఫారసుల మేరకు ప్రతీ ఏటా వారి వారి కమతాలలో 33 శాతం వరకు తాము సాగుచేస్తున్న రకాల్లో నూతన ధృవీకరించిన విత్తనంతో భర్తీ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, మాజీ సర్పంచ్ బుచ్చ మురళీకృష్ణ, కొర్రాయి అప్పన్న, ఈగల అప్పన్న, ముద్ద కృష్ణారావు, సనపల నరసింహ, దేపల్లి మోహనరావు, ఇప్పిలి శ్రీనివాసరావు, పిల్లల ప్రసాద్, తోనంగి రవి, గంగరాపు గడ్డయ్య, కొన్ని లచ్చు, కొన్ని రాజబాబు, కొన్ని వీరస్వామి, పిల్లల మల్లేసు, కర్రి హరిబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఐక మోహిని, పూడి శ్రీవాణి పాల్గొన్నారు.

పేదలకు పక్కా ఇళ్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - కంచిలి: పేదలకు పక్కా ఇళ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 18వ తేదీన సచివాలయాల వద్ద అర్జీల సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని బుధవారం ఇచ్చాపురం నియోజకవర్గం కంచిలి మండలంలో గల భువనపురం, రంగోయి, యస్.బల్లిగాం, కొనక, శాసనం గ్రామాలలో ఇల్లు స్థలాలు లేని వారితో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి మాట్లాడారు. పక్కా ఇల్లు లేని వారి కష్టాలను తెలుసుకుంటూ ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. కార్యక్రమంలో కొన్న శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కనుమరుగవుతున్న మహేంద్ర తనయ

విశాలాంధ్ర - జలుమూరు: శ్రీకాకుళం జిల్లా వంశధార నాగావళి నదులతో పాటు మహేంద్ర తనయ నది ఉంది. పాతపట్నం మెలియాపుట్టిపై ప్రాంతం నుండి నదిగా ప్రవహిస్తూ గొట్టా బ్యారేజ్ వద్ద కలిసిపోతుంది. గతంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు గల ఈ నది అనేక ప్రాంతాలకు సాగునీరు అందించేదని నేడు మహేంద్రతనయ నది చూస్తే చిన్నపాటి కాలువను తలపిస్తున్న విధంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. పాతపట్నం మండలం సీది నుండి పాతపట్నం చివర గ్రామాల వరకు కనిపిస్తుంది. ఈ నది చూపరులకు ఆశ్చర్యం కలిగిస్తుంది. రోజురోజుకు ఈ నది కనుమరుగైపోతుందని దీనిపై పాలకులు అధికారులు పరిశీలించి నదిలా కనిపించేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

బాలికల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం: జిల్లాలో పాఠశాల ఈడు బాలికల్లో హిమోగ్లోబిన్ రేటు ప్రమాదకర స్థాయికి చేరుకుంటోందని, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి వారందరిని ఆరోగ్యవంతులని చేసే బాధ్యతను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం బేటీ బచావో - బేటీ పడావో అంశంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో భాగంగా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల రక్తనమూనాలు సేకరించి వారిలో హిమోగ్లోబిన్ శాతం, ఎత్తు, బరువు కొలిచి రక్తహీనత ఉన్నవారిని గుర్తించి ఐరన్ మాత్రలు పంపిణీ చేయాల న్నారు. బరువు తక్కువగా ఉన్న విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చర్యలు చేపట్టాలని, ప్రతిరోజూ రెండు చొప్పున ఐరన్ పోలిక్ టాబ్లెట్లను విధిగా ఆయా విద్యార్థినిలకు అందించాలని, ప్రమాదకర పరిస్థితుల్లో హిమోగ్లోబిన్ నమోదైన వారు సరైన పౌష్టిక ఆహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. డి వార్మింగ్ టాబ్లెట్లను తప్పనిసరిగా వేసుకునేలా చూడాలని, ఇకపై తరచుగా హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. ఈ ఏడాది డ్రాప్ అవుట్ విద్యార్థినిల సంఖ్య 2245గా నమోదు కావడం ఆందోళనకర విషయమన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించినప్పుడే భవిష్యత్తులో మహిళా సాధికారత సాధ్యమవుతుందని చెప్పారు. పాఠశాలలో విద్యార్థులకు మరుగుదొడ్లు ఏర్పాటు తప్పనిసరిగా చేయాలని చెప్పారు. మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం లేని పాఠశాలలపై ఆరా తీశారు. స్త్రీ పురుషుల నిష్పత్తిపై కలెక్టర్ డిఎంహెచ్‌ఓను ప్రశ్నించగా గతంలో కంటే అభివృద్ధి ఉందని, పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, స్కానింగ్ సెంటర్లు వద్ద నిఘా ఉంచినట్లు ఆమె వివరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి.శాంతి శ్రీ బేటీ బచావో - బేటి పడావోపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి అత్యవసర ఫోన్ నెంబర్ల గోడపత్రికను, కిశోర బాలికా వికాసం అనే మరో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రాజా, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మీనాక్షి, సెట్ శ్రీ సీఈవో ప్రసాదరావు, డిఎస్‌డిఓ శ్రీధర్, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి ప్రణాళిక గుణాత్మకంగా ఉండాలి

- ఎంపీడీవో వెంకట్రావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు గుణాత్మకంగా ఉండాలని ఎంపీడీవో రోణంకి వెంకట్రావు అన్నారు. అభివృద్ధి ప్రణాళికలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాట్లాడుతూ ఈ ప్రణాళికలు భవిష్యత్తులో రాష్ట్ర దిక్సూచిలుగా ఉండాలని అభిప్రాయపడ్డారు. 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గాను గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వివరించారు. గ్రామాల నిర్మాణం ప్రణాళికల ద్వారా జరుగుతోందని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు వారి వారి అభిప్రాయాలను వివరించారు. అభివృద్ధి ప్రణాళికలో భాగంగా గ్రామాలకు కావలసిన మౌలిక వసతులతో పాటు సదుపాయాలు రహదారులు కమ్యూనికేషన్ వ్యవస్థలు వంటి వాటిని భవిష్యత్ తరాలకి దిక్సూచిగా ఉండే విధంగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డీ గోపాలరావు మాట్లాడుతూ అన్ని విభాగాల వారు సమ న్వయంతో వ్యవహరించి నిర్మాణా త్మమైన ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, ఎన్ ఆర్‌ఈజీఎస్ సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడ్డ నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర - రణస్థలం: జి.సిగడాం మండల కేంద్రంలో ఇటీవల వ్యవసాయ భూమి తగాదాల్లో వైసీపీకి చెందిన కొందరు కర్రలతో, కత్తులతో టీడీపీకి చెందిన నాయన సూర్యనారాయణ, వెంకట్రావులపై దాడి చేయగా వారు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం విదితమే. ఈ ఘటనకు సంబంధించి జి.సిగాడాం ఎస్సై, తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో బాధితుల నుంచి వివరాలు సేకరించి, వారిచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన నాయనా శివన్న, లక్ష్మణరావు, సీతం నాయుడు, శంకర్రావు, గొవి, రాజు అనే ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి రణస్థలం మండల కేంద్రంలో ఉన్న జెఆర్ పురం పోలీసు స్టేషన్‌లో సీఐ అవతరం బుధవారం మీడియా ముందు ప్రవేశ పెట్టి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జి.సిగాడాం ఎస్సై మధుసూదనరావును తన సిబ్బందిని సిఐ అవతారం అభినందించారు. ఈ మీడియా సమావేశంలో జెఆర్ పురం ఎస్సై చిరంజీవి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థినులు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న ఆర్జీయూకేటీ, శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థినులు ఎం. మౌనిక, ఎస్.జీవిత జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ, ఏవో ముని రామకృష్ణ, అకడమిక్ కార్ల మోహనకృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ వాను. వెల్ఫేర్ డీన్ జి.రవి అభినందించారు.

ఫిజియోథెరఫీతో చలనం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : అంగవైకల్యంతో బాధపడుతున్న వారు ఫిజియోథెరఫీ ద్వారా ఉపసమనం కలుగుతుందని ఫిజియోథెరఫిస్ట్ బి.అమూల్య అన్నారు. స్థానిక ఎం.పి.ఎల్.పి.సి భవిత కేంద్రంలో బుధవారం 12మంది చిన్నారులకు

ఫిజియోథెరఫీ నిర్వహించారు. ఇంటి వద్ద తల్లిదండ్రులు కుటుంబీకులు రోజుకు కనీసం 2-3 గంటల పాటు చిన్నారులతో తేలిక పాటి వ్యాయామాలు చేయించడం ద్వారా అవయవాల్లో చలనం వస్తుందని ఆమె అవగాహన కల్పించారు. హెచ్.ఎం. శివకుమార్, భవిత ఉపాధ్యాయులు ఎస్.సూర్యం, సోమేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపోరు గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - టెక్కలి: విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దుచేయాలని, ఉచిత ఇసుక అమలు చేయాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, ప్రభుత్వ శాఖలలో ఖాళీలు భర్తీ చేయాలని తదితర డిమాండ్‌లతో ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు తెలిపారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, ఉద్యోగుల తొలగింపు విరమించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టెక్కలిలో ప్రజాపోరు గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి యల్లయ్య, ఉర్జాన లక్ష్మణరావు, ఉర్జాన మాధవరావు, బగాది వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా ఆదిత్యుని తెప్పోత్సవం

విశాలాంధ్ర - అరసవల్లి: అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో బుధవారం కార్తీక శుద్ధ ద్వాదశి (క్షీరాబ్ది ద్వాదశి) పురస్కరించుకుని బుధవారం సాయంత్రం 4:15 ని"లకు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో శ్రీ సూర్య నారాయణ స్వామి వారి ఉత్సవ మూర్తులకు ఆలయ అనివెట్టి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి ఇంద్ర పుష్కరిణిలో హంస వాహనంపై స్వామి వారికి తెప్పోత్సవం, శ్రీ చక్రార్చన, తదుపరి గ్రామ తిరువీధి నిర్వహించారు. అనంతరం స్వామి క్షీరాబ్ది వ్రతం, అభిషేకం, అర్చన, నక్షత్ర దీపారాధన స్వస్తి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా కోర్టు న్యాయమూర్తి, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర రావు కుటుంబ సభ్యులు, టౌన్ డిఎస్పి సిహెచ్ వివేకానంద, రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రత్యూష, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ ఇప్పిలి జోగి సన్యాసిరావు, ఆలయ పాలక మండలి సభ్యులు మండవల్లి రవి, నెమలపురి కోటేశ్వర చౌదరి పాల్గొన్నారు. అందరి సమన్వయంతో తెప్పోత్సవం విజయవంతంగా పూర్తయిందని ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు.

సారవకోటలో సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-జలుమూరు: మండల కేంద్రంలో సారవకోటలో టిడిపి పార్టీ పిలుపుమేరకు బుధవారం మాజీ ఎంపీటీసీ కోన వెంకటేశ్వర్ల అధ్యక్షతన టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. పార్టీ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో భాగంగా దీనిని చేపట్టారు. ఆయనతోపాటు టిడిపి రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, ఐ టిడిపి ఇన్‌చార్జ్ సురవరపు తిరుపతిరావు, మంద సూర్యనారాయణ, పలువురు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

జమిలి ఎన్నికల ఆలోచన మంచిదే..

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: లోకసభ, వివిధ రాష్ట్రాల శాసనసభల సభ్యుల (ఎంపి, ఎమ్మెల్యేల) ఎన్నికకు ఒకేసారి జమిలి ఎన్నికలు జరిపించడానికి కేంద్రంలోని ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ఆలోచన చేయడం మంచి పరిణామం అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీన ఢిల్లీరావు, ఆ సంఘం రాష్ట్ర స్థాయి న్యాయ సలహాదారు చౌదరి లక్ష్మణ రావు అన్నారు. బుధవారం వారు శ్రీకాకుళంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జమిలి ఎన్నికలతోపాటు కొన్ని ఐరోపా దేశాల్లో అమల్లో ఉన్న రీకాల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని వారు సూచించారు. ఒక్కసారి ఎన్నికైతే ఐదేళ్లు ఎలా పాలన సాగించినా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నా ఇప్పుడు అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం ప్రజలు భరించాలన్నారు. కానీ రీకాల్ విధానంలో అటువంటివి అరికట్టవచ్చు అన్నారు. దీనివల్ల రాజకీయ అవినీతి తగ్గుతుందని తద్వారా మిగతా వ్యవస్థలన్నీ గాడినపడతాయన్నారు. మేధావులంతా ఈ విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు.

పంచాయతీల అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళికలు: ఈఓపీఆర్డీ

విశాలాంధ్ర - ఎల్ఎన్ పేట: గ్రామ పంచాయతీల అభివృద్ధికి పటాష్టమైన ప్రణాళికలు రూపొందించుకొని భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధికి అందరూ సహకరించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావులు అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం అందజేసే నిధులపై ఇప్పటి నుండి గ్రామ పంచాయతీలకు అవసరమైన మౌలిక వసతులపై ఇప్పటి నుండి సరైన ప్రణాళిక వసతులపై ఇప్పటి నుండి సరైన ప్రణాళికలు తయారు చేసి ఆవిధంగా వచ్చే నిధులను వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌ఎస్ టీం సభ్యులు మోసిస్, సమీర్ పంచాయితీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల మెరుపు సమ్మె

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: మున్సిపల్ శానిటరీ మేస్త్రిలను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు, అధ్యక్షుడు కె.వేణుగోపాల్ మున్సిపల్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం సంఘం ఆధ్వర్యంలో శ్రీకాకుళం నగర పాలక సంస్థ కార్యాలయం దగ్గర బుధవారం మెరుపు సమ్మె చేపట్టారు. చాలా కాలంగా శానిటరీ మేస్త్రిలుగా విధులు నిర్వహిస్తున్న పెదాలపు మోహన్ కృష్ణ, అల్లు ఉపేంద్ర, పెసల రాములను అకారణంగా నిలిపివేయడం అన్యాయం అన్నారు. ఎటువంటి ముందస్తు లిఖితపూర్వకమైన నోటీసులు కానీ, మెమోలు కానీ ఇవ్వకుండా విధుల నుంచి ఆపడం దుర్మార్గమన్నారు. బేషరతుగా ముగ్గురు మేస్త్రీలను విధుల్లోకి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్య మాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంజినీరింగ్ కార్మిక సంఘం నుంచి కార్మికులు నాయ కులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు ముద్దాడ రామారావు, అల్లు రవి, కలగ.జగదీష్, తొంపల షణ్ముఖరావు, చిన్నబాబు, ఇంజినీరింగ్ కార్మిక సంఘం నుండి కిషోర్, సతీష్, శ్యామలరావు, శేఖర్, రాఘవ, సింహచలం, మున్సిపల్ యూనియన్ నాయకులు జె.గురుమూర్తి, ఎన్.పార్థసారథి, ఆర్జి గణేష్ ఆర్.గణేష్, రామ చంద్ర, గౌతం రాజు, డి.రమణ, రసూల్, తిరుమల రావు, అర్జి.గణేష్, సొగ్గాడు, తారక, సోషల్ మీడియా ప్రతినిధి అరుగుల రమణ, మహిళా కమిటీ సభ్యులు సీతమ్మ, సూర్య కళ, అర్జీ లక్ష్మి, టి.ఇందు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-జలుమూరు: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నేడు గురువారం మండల కేంద్రం సారవకోట గ్రంథాలయంలో వారోత్సవాలు ప్రారంభం అవుతాయని గ్రంథల అధికారిని డి సాయమ్మ తెలిపారు. ఉదయం 9 గంటలకు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అనంతరం బాలల దినోత్సవం జరుపుకున్నని 15న పుస్తక ప్రదర్శన 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుట 17న కవి సమ్మేళనం 18న కీజు వాచ్ రచన పోటీలు 19న మహిళా దినోత్సవం ముగ్గుల పోటీలు, 20న ముగింపు కార్యక్రమం జరుగుతుందని సాయమ్మ తెలిపారు.

కళింగ కార్పొరేషన్ డైరెక్టర్లుగా 'తమ్మినేని', 'పేడాడ'

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్ర కళింగ కార్పొరేషన్ అధ్యక్ష పదవి ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నరస న్నపేటకు చెందిన న్యాయవాదికి అందించా రు. అలాగే కార్పొరేషన్ డైరెక్టర్లుగా 15 మంది ని నియమించారు. అందులో ఆముదాలవ లస కు చెందిన ఇరువురికి స్థానం కల్పించారు. తెలుగుదేశం పార్టీ లో సీనియర్ నాయ కులు తమ్మినేని చంద్రశేఖర్ కు జనసేనలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావుకు డైరెక్టర్ పదవి అందించారు. తమ్మినేని చంద్రశేఖర్ కుటుంబం పార్టీ ఆవి ర్భావం నుంచి సేవలు అందించారు. తండ్రి స్వర్గీయ శ్యామలరావు మండల ఎంపీపీ జడ్పిటిసి పదవులను రెండేసి పర్యాయాలు నిర్వహించారు. అంతేకాకుండా ఎన్టీ రామా రావు చంద్రబాబు లకు సుపరిచితుడుగా వ్యవహరించి ఆముదాలవలస నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను అప్పట్లో నిర్వహించా రు. ఆ సమయంలో సీతారాం మంత్రిగా వ్యవహరించారు. జిల్లా రాష్ట్రస్థాయి పార్టీ పదవులు కూడా శ్యామల రావు నిర్వ హించారు. ప్రస్తుతం చంద్రశేఖర్ తల్లి భార తమ్మ ఎంపీటీసీగా వ్యవహరిస్తున్నారు. సుమారు దశాబ్దన్నర కాలం పాటు జనసేన పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి 2019లో జనసేన అభ్యర్థిగా ఆముదాలవలస నియో జకవర్గంలో పోటీ చేశారు. రాజకీయ అను భవం ఉన్న వారికి కంటి తుడుపు చర్యగా పదవి అందించారని అభిమానుల నోట వినిపిస్తుంది. రాష్ట్రస్థాయి కార్పొరేషన్‌లో వీరికి డైరెక్టర్గా స్థానం కల్పించడంపై భిన్న భిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నిజానికి కార్పొరేషన్ చైర్మన్‌గా ఆముదాలవలస నియోజకవర్గానికి చెందిన కాళింగ కుల స్తులకు అందించాల్సి ఉన్నప్పటికీ కేవలం డైరెక్టర్ల పదవలతో పార్టీ సరిపట్టిందని కార్యకర్తల పెదవిరుస్తున్నారు.

వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

- సీనియర్ సివిల్ జడ్జి రెడ్డి సన్యాసినాయుడు

- వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం 2007 పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: వృద్ధాప్యం లో ఉన్న తల్లి దండ్రుల పోషణ, రక్షణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టం తరుపున కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందనిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి రెడ్డి సన్యాసినాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వం వయావృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసినటువంటి వయావృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం 2007 పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చేపట్టాలని వివిధ ప్రాంతాల నుంచి హాజరైనటువంటి రిటైర్డ్ ఉద్యోగులు మరియు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు ముక్తకంఠంతో కోరారు .శ్రీకాకుళం జిల్లా న్యాయస్థానం ఆవరణలో ఉన్న న్యాయ సేవా సాధికార సంస్థ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన శ్రీకాకుళం జిల్లా స్థాయి వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 పై అవగాహన సదస్సులో పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి రెడ్డి సన్యాసినాయుడు మాట్లాడుతూ భారతీయ సమాజంలో సాంప్రదాయ పద్ధతులు, విలువలు, పెద్దవారి భద్రత, సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా 2007 లో తీసుకొచ్చినటువంటి ఈ చట్టం గ్రామీణ ప్రాంతా ల్లో నివసిస్తున్న వయో వృద్ధులకు చేరాలని దీనికి వయో వృద్ధుల శాఖ చొరవ తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఉండటం వల్ల ఈ చట్టం ప్రాధాన్యత తెలియక పోవటం వల్ల చాలా మంది వృద్ధులు నిర్లక్ష్యానికి గురి అవుతున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఈ చట్టం ప్రాధాన్యతను తెలుసుకొని పిల్లలు ఎవరు కూడా వృద్ధులను నిర్లక్ష్యం చేయకూడదని తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేసే వారిపై ఈ చట్టం ద్వారా శిక్షలు వేసే పరిస్థితి కూడా ఉందని స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో మూడు డివిజన్ల పరిధిలో ఉన్న రెవెన్యూ శాఖ అధికారులు ఇతర శాఖల సహకారాన్ని తీసుకొని పెద్దయెత్తున అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు.. సాధారణ న్యాయస్థానాల కంటే సత్వర న్యాయం అందించే వెసులబాటు ఈ చట్టాన్ని అమలు చేసే రెవెన్యూ డివిజన్ అధికారులు కలెక్టర్లకు ఉన్నాయన్నారు. వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సదస్సు లో జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ నర్తు కళ్యాణ్ బాబు, రిమ్స్ ఆస్పత్రి మానసిక ఆరోగ్య నిపుణరాలు డాక్టర్ అఖిల, వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె.కవిత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు జి. ఇందిరా ప్రసాద్ , పాలిసెట్టి మల్లిబాబు, రిటైర్డ్ జిల్లా విద్యాశాఖఅధికారి బలివాడ మల్లేశ్వర రావు, సీనియర్ జర్నలిస్ట్ శాసపు జోగినాయుడు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్‌లతో పాటు పీపుల్స్ సిక్స్‌లు కూడా అమలుచేయాలి

ప్రజా హక్కుల ర్యాలీని జయప్రదం చేయండి



విశాలాంధ్ర-పలాస : విజయవాడలో డిసెంబర్ 4న జరిగే ప్రజా హక్కుల ర్యాలీలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ శ్రీకాకుళం జిల్లా కమిటీ పిలుపునిచ్చారు.ఈ మేరకు బుధవారం కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసి రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చి సుమారు ఆరు నెలల కావస్తున్న నేటికి సంపూర్ణంగా యిచ్చిన హామీలను నెరవేర్చలేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు పీపుల్స్ సిక్స్ పథకాలు కూడా అమలు చేయాలన్నారు. అలాగే జీడి రైతులకు అవసరమైన జీడి పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయాలని, జీడికి గిట్టుబాటు ధర ప్రకటించాలని కోరారు. అఫ్ షోర్ నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి ఇచ్చాపురం వరకు నీరు అందించాలన్నారు. అర్హులైన పేదలకు అందరికి ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని. విశాఖ స్టీల్ ప్లాంట్ ను పునరుద్ధరించి, ఆంధ్రులకు అంకితం చేయాలని,నూతన విద్యావిధానాన్ని రద్దుచేసి, నాన్యమైన విద్యను ప్రభుత్వం ఉచితంగా అందజేయాలన్నారు. విద్యారంగాన్ని ప్రైవేటీకరణను నిలిపి వేయాలని, ఏటా15 లక్షలు ఉద్యోగాలు కల్పించి, ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి 5000 రూపాయలు అందజేయాలని, పరిశ్రమలు, పబ్లిక్ రంగ సంస్థలు ప్రైవేటీకరణను నిలిపి వేయాలన్నారు. ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేసి, వైద్యరంగాన్ని ప్రైవేటీకరణను నిలిపి వేయాలని, ఉపాదీ గ్రామీణ పథకాన్ని రోజువారి 600 రూపాయలు వేతనం అందించి, 200 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. పారి శుద్యంతో పాటు, ఇతర రంగాలలో ఒప్పంద విధానం రద్దుచేసి ప్రభుత్వ నియమాల ప్రకారం 35000 కనీసం వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు బొడ్డపాడు సచివాలయంలో విఆర్‌ఓ సంతోష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతాంగ నాయకులు మద్దిల రామారావు, వంకల అప్పయ్య, నాగేశ్వరరావు పిన్నింటి,రాపాక మునలయ్య, పొతనపల్లి కామేశ్వరరావు పోతన పల్లి అప్పారావు, కుత్తుం దుష్యంత్, జగదీష్, రామక్రిష్ణ, దేవరాజు, హేమారావులు పాల్గొన్నారు.

చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం కల్పించాలి

ఏపిటిపిసి చైర్మన్ వజ్జ బాబురావు



విశాలాంధ్ర-పలాస : జిల్లాలో చిన్న తరహా పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని రాష్ట్ర స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు. బుధవారం కామర్స్ అండ్ ఇండస్ట్రీ మంత్రి భరత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస పరిశ్రమలకు స్థాపించడానికి అనువైన ప్రాంతమని ఇప్పటికే 200 పైగా జీడి పరిశ్రమలు ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఉన్న పారిశ్రామిక వాడలో తక్కువ మంది వ్యవస్థాపకులకు అవకాశం కల్పించారని,కొత్త పారిశ్రామిక వాడ గుర్తించడం జరిగిందని అది మరి కొంత ఎక్కువ విస్తీర్ణం చేస్తే అనేక మంది కొత్త పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తారని అన్నారు. జిల్లాలో పలాస ఎం.ఎస్.ఎం.ఈలు మరికొన్ని చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని మంత్రి భరత్ ను కోరారు.

పారిశుద్ధ్య సమస్యలు అధిగమించేందుకు కృషి

మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు



విశాలాంధ్ర-పలాస: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో పారిశుధ్య సమస్యలు అధిగమించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చాలా కాలంగా మరమ్మత్తులో నిరుపయోగంగా ఉన్న పారిశుద్ధ్య విభాగానికి చెందిన, 42 పుష్ కార్ట్ లు మరియు 22 డంపర్ బిన్ లకు మరమ్మత్తులు చేస్తున్న విధానాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల విధులకు ఎటువంటి ఆటంకం లేకుండా తొందరగా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మరమ్మత్తులు చేపట్టిన ఈ డంపర్ బిన్ లు, పుష్‌కార్ట్‌లు వినియోగంలోకి వచ్చినట్లయితే ప్రధానంగా ఎదుర్కొంటున్న పలు పారిశుద్ధ్య సమస్యలను అధిగమించి, పట్టణ పారిశుధ్యంను మరింత మెరుగుపరచవచ్చని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

చల్లవానిపేటలో అన్న సంతర్పణ కార్యక్రమం



విశాలాంధ్ర -జలుమూరు: మండలం చల్లవానిపేట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీకమాసం ద్వాదశి బుధవారం భారీ అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కొన్ని సంవత్సరాల క్రితంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో చల్లవానిపేట గ్రామం తో పాటు ప్రైవేట్ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు లింగాలవలస, గంగాధరపేట, పంగవానిపేట, అబ్బాయిపేట, దరివాడ, జోనంకి గ్రామాల నుండి వందలాది మంద భక్తులు పాల్గొని స్వామివారి పాదస్య ప్రసాదాన్ని స్వీకరించారు.

ఎర్రగొండ నీలవరం తీగల మెట్టలో వైద్య శిబిరాలు

వైద్యాధికారి డివి హేమంత్

విశాలాంధ్ర-కొయ్యూరు : మండలంలో అతి మారుమూల యూ.చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఎత్తైన కొండలపై ఉన్న మారుమూల గ్రామాలైన ఎర్రగొండ నీలవరం తీగల మెట్ట ల్లో వైద్యాధికారి డివి హేమంత్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు బుధవారంఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న జ్వర పీడితులను పరీక్షించి ఆర్డిటి రక్త పరీక్షలు వంటివి నిర్వహించారు. అదేవిధంగా ఈ వైద్య శిబిరాల్లో ఏఎంసీ మరియు పిఎంసిలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలగిరిజనులతో వైద్యాధికారి డివి హేమంత్ మాట్లాడుతూ ఎటువంటి రోగాలు బారిన పడిన వెను వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలివచ్చి వైద్య శిక్షణ చేయించుకోవాలని ఆయన సూచించారు అదేవిధంగా వేడి నీటిని ప్రతి ఒక్కరు తాగాలని అలాంటప్పుడే ఎటువంటి జ్వరాలు బారిన పడకుండా ఉంటారని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈ ఏఎన్ఎం యూ. చిడి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ

విశాలాంధ్ర-జీ.కే వీధి : మండలలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఎం.పీ.టీ.సీ లు,సర్పంచ్ సభ్యులకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను అమలుపరిచి వాటి ఆవశ్యకతను రూపొందించడంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇన్చార్జి ఎంపీడీవో ఇమ్మనుయెల్ అన్నారు. గ్రామపంచాయతీలో ఆర్థిక వనరులు ఎలా సమీక్షించాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నుండి విడుదలయే నిధులు వాటిని ఏవిధంగా అభివృద్ధి కార్యక్రమాలపై ఎలా వినియోగించుకోవాలో, పనులు గుర్తించాలి గ్రామసభలో తీర్మానించాల్సిన అంశాలపై ఈవో.పి.ఆర్.డి పాపారావు, డి.డి.ఓలు అరుణ్‌కుమార్, రాజ్యలక్ష్మి, బాలకృష్ణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, వైస్‌ఎంపీపీ చప్పగడ్డ ఆనందరావు, లోతదేముడు, పసుపులేటి నాగమణి, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విప్ పదవికి ఎమ్మెల్యే డా.అశోక్ ఎంపికపై కోత హర్షం

విశాలాంధ్ర-పలాస: కాళింగులకు అత్యున్నత స్థాయిలో గుర్తింపునిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విప్ పదవికి ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.బెందాళం అశోక్ ను ఎంపిక చేయడం పట్ల పలాస నియోజకవర్గం జనసేన నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కోత. పూర్ణచంద్రరావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సౌమ్యుడు, మృదు స్వభావి, మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన అశోక్ ఇచ్ఛాపురం నియోజకవర్గం కీర్తిని రాష్ట్రమంత తెలిసోచ్చేలా తన బ్రాండ్ ను నిలిపారన్నారు. జమిందారీ కుటుంబంలో పుట్టిన అశోక్ తన తండ్రి ప్రకాష్ రాజకీయ సేవా కీర్తిని పుణికి పుచ్చుకుని అటు బడుగు బలహీన వర్గాలకు చేదోడు వాదోడుగా నిలబడే గొప్ప మనసున్న వ్యక్తి అశోక్ కు విప్ పదవి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే హ్యాట్రిక్ ఎమ్మెల్యే బెందళం అశోక్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

25 నుంచి 108 సిబ్బంది సమ్మెకు పిలుపు



విశాలాంధ్ర-పలాస : జిల్లాలోని 108 సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్యశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వమే 108 వ్యవస్థను నడిపించాలని, ఇతర ప్రైవేట్ కంపెనీలు నడపడంతో కాంట్రాక్ట్ మారిన ప్రతిసారి 108 సిబ్బందికి రావలసిన బకాయిలు ఇతర అలవెన్స్ నష్టపోతున్నామని వాపోయారు. తమ డిమాండ్లను పరిష్కారించకపోతే ఈ నెల 25 నుండి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు టి విజయ మోహన్, ఈశ్వర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ దీప అలంకరణలతో మెరుస్తున్న శివాలయాలు

విశాలాంధ్ర-జలుమూరు : కార్తీక మాసం వచ్చిందంటే చాలు హిందువులు తన సాంప్రదాయ పద్ధతిలో భక్తి భావాలతో అనేక గుడులు గోపురాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ వస్తుంది. జలమూరు సారవకోట మండలాల్లో పుణ్యక్షేత్రాలతో పాటు చరిత్ర గల ఆలయాలు కార్తీక మాసం ఏకాదశి ద్వాదశి పౌర్ణమి పర్వదినాలను దృష్టిలో పెట్టుకొని అనేక దేవాలయాలు విద్యుత్ దీప అలంకరణలతో అద్భుతంగా ఆనందంగా కనిపిస్తున్నాయి ప్రజల్ని ఎంతో ఆకట్టుకుంటున్నాయి.

నేటి నుండి గ్రంధాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : పట్టణంలో శాఖా గ్రంధాలయంలో నేటి నుంచి గ్రంధాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా తెలిపారు. బాలల దినోత్సవ కార్యక్రమాలతో ప్రారంభించి వివిధ కార్యక్రమాలు, పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం ద్వారా గ్రంధాలయాల పాఠకులను ప్రోత్సహించే చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

బాలి యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర -టెక్కలి: శ్రీముఖలింగంలో 2024 ప్రాచీన కళింగ సీమ సాంప్రదాయమైన బాలి యాత్రను ఈనెల కార్తీక పౌర్ణమి తదుపరి ఆదివారం అనగా 17వ తారీఖున పూర్వపు కళింగ రాజ్య రాజధాని అయిన శ్రీముఖలింగం పుణ్యక్షేత్రంలో పునః ప్రారంభం జరుగుతుందని బుధవారం దవల రంగబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంకాలం 6:00 వరకు శ్రీముఖలింగేశ్వర స్వామి దర్శనం అనంతరం వంశధార నది తీరాన దీపారాధన ఉంటుందని తెలిపారు. కావున ప్రాచీన సాంప్రదాయాన్ని పునః ప్రారంభిస్తున్న సందర్భంగా కళింగసీమ ప్రాంతానికి చెందిన ప్రజలంతా అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగబాబు కోరారు.

డిగ్రీ రెండో సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థుల రెండో సెమిస్టర్ ఫలితాలను వర్సిటీ అధికారులు బుధవారం విడుదల చేశారు. బీఏ, బీబీఏ, బీసీఏ, బీకాం, బీఎస్సీ, బీవీహెచ్ కోర్సుల్లో మొత్తం 7,785 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, ఇందులో 2,925 మంది ఉత్తీర్ణులై 37.57 శాతం ఫలితాలు నమోదయ్యాయి. పరీక్షా ఫలితాల వివరాలను వర్సిటీ వెబ్సైట్, జ్ఞానభూమి పోర్టల్‌లో అందుబాటులో ఉంచామని ఇన్చార్జి డీన్ డాక్టర్ జి. పద్మారావు తెలిపారు. ఫలితాలపై ఎలాంటి సందేహాలు ఉన్నా 15 రోజుల్లోగా పునః మూల్యాంకనానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

విద్యుత్ ఫిర్యాదులపై త్వరితగతిన పరిష్కారాలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : విద్యుత్ సంబంధించిన అంశాలపై అందిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని ఏపిఈపిడిసిఎల్ సి.జి.ఆర్.ఎఫ్ చైర్మన్ డాక్టర్ బి.సత్యన్నారాయణ అన్నారు. బుధవారం స్థానిక సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ అదాలత్‌ను నిర్వహించారు. 11 వినతులు రావడంతో వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడాదిలో 8222 ఫిర్యాదుల రాగా వాటిల్లో 8100 పరిష్కరించామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. పలుచోట్ల విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయించాలని, విద్యుత్ బిల్లులు సవరించాలని వినతులు సమర్పించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విద్యుత్ వినియోగం-సమస్యలు-పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ రబీన్‌కుమార్ పాఢి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సి.జి.ఆర్.ఎఫ్ చైర్మన్ మాట్లాడుతు విద్యుత్ సంబంధిత సమస్యలు తెలియజేయడానికి 1912 సేవలు ఉపయోగించు కోవాలని, నేరుగా ఫిర్యాదుల సమర్పించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.జి.ఆర్.ఎఫ్ సభ్యులు షేక్‌బాబర్, ఈఈ విఘ్నేశ్వరరావు, ఏ.ఈ. గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ఉద్యమించాలి

విశాలాంధ్ర-పలాస: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిరి దానేష్ పిలుపునిచ్చారు.ఈ మేరకు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టాలని కోరుతూ బుధవారం కరపత్రంను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల నుండి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు అనేక రూపాలలో నిరసనను వ్యక్తం చేసినా కేంద్ర ప్రభుత్వం మౌనంగానే ఉందని, వెంటనే స్పందించి మౌనాన్ని వీడి స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. స్టీల్ ప్లాంట్ కు వ్యతిరేకంగా జరుగుతున్న వివిధ ఉద్యమాలను రాష్ట్ర,దేశ ప్రజలు మద్దతు తెలిపాలని కోరారు. .పారిశ్రామిక అభివృద్ధి కే మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెబుతున్న నేటి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ప్రయత్నాలు మొదలు పెట్టాలన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్రను ఆదుకోవాలని ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోస్ట్ కార్డు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని అలాగే 25 జనవరిలో జరిగే ఉద్యమంలో కూడా రెండు రాష్ట్రాల ప్రజల పాల్గొని విజయవంతం చేయాలని పౌర హక్కుల సంఘం నాయకులు కోరారు. దేశంలో ప్రభుత్వ రంగాలలో జరుగుతున్న ప్రైవేటైజేషన్ ఆపాలని ప్రభుత్వ సంస్థలను జాతీయ సంపదగా గుర్తించి వాటిని కాపాడాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిండి వెంకట్రావు ఉపాధ్యక్షులు రామారావు సహాయక కార్యదర్శి సోమనాథం జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మణ్ దున్న కృష్ణ పూర్ణచంద్రరావు జోగారావు వైకుంఠరావు ఢిల్లీ రావు దానయ్యలు పాల్గొన్నారు.

57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల పోస్టర్స్ కలెక్టర్ విడుదల



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే 57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల పోస్టర్స్ మరియు కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్. జిల్లా కలెక్టర్ ఆహ్వానం పత్రం అందజేసి గ్రంధాలయ వారోత్సవాలకు ఆహ్వానించిన జిల్లా గ్రంధాలయ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు. ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి 20 వ తేదీ వరకు జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని అలాగే ఈ సంవత్సప్రకటనరం కూడా 57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది అని, ఈ వారం రోజులు అనగా మొదటి రోజు వారోత్సవాల ప్రారంభం, బాలల దినోత్సవం చిత్రలేఖనం పోటీలు, పుస్తక ప్రదర్శన, విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు, మరియు కవి సమ్మేళనం, గ్రంధాలయ ఉద్యమ కారుల సంస్మరణ సభలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా ఈ వారోత్సవాలలో అందరు పాల్గొని జయప్రదం చేయవలసింది గా కోరారు. ఈకార్యక్రమం లో శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంధాలయ డిప్యూటీ లైబ్రేరియన్ వి వి జి ఎస్ శంకరరావు, మరియు అసిస్టెంట్ లైబ్రేరియన్ పి వి భాస్కర రాజా పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కారంపై గ్రామసభ



విశాలాంధ్ర-టెక్కలి: గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారం పై మండలంలో స్థానిక రావివలసలో బుధవారం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంకి సంబంధించిన గ్రామసభను నిర్వహించారు. ఈ సభలో గ్రామంలో ఉన్న పలు ప్రధాన సమస్యలు పరిష్కారంకి ముందు అడుగు వేద్దామని టిడిపి నాయకులు ఎల్.ఎల్ నాయుడు అన్నారు. అనంతరం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కి సంబంధించిన చెరువులు పూడిక తీత, సిసి రహదారులు, కాలువలు, స్మశానం వాటిక జంగిల్ క్లియరెన్స్, స్మశాన వాటికకు రహదారులు, పశువుల శాలలు, రజకలకు ప్రత్యేకంగా ఒక చెరువు కేటాయించి అక్కడ వారికి ధోబి గార్డ్ నిర్మించటం, ఇలా గ్రామంలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు తీర్మానం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి అనపాన జనార్ధన రెడ్డి, వైస్ సర్పంచ్ దామోదర్, సచివాలయ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 15 నుండి జిల్లా మీదుగా భువనేశ్వర్‌కు ప్రత్యేక రైలు

- ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ జెడ్ ఆర్‌యుసిసి మెంబర్ శ్రీనివాసరావు



విశాలాంధ్ర-కవిటి : ఈనెల 15వ తేదీ నుండి శ్రీకాకుళం జిల్లా మీదుగా విశాఖపట్నం-భువనేశ్వర్‌కు జనసాధరణ (08536) ప్రత్యేక రైలును రైల్వేశాఖ నడుపుతుందని రైల్వే ప్రయాణికులు ఈ రైలు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ జెడ్ ఆర్ యు సి సి మెంబర్ శ్రీనివాస్ రౌలో(రంగా) కోరారు. రైల్వే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని శ్రీకాకుళం జిల్లా మీదగా విశాఖపట్నం-భువనేశ్వర్‌కు జనసాధరణ (08536) ప్రత్యేక రైలు ప్రతిరోజు ఈ మార్గం గుండా నడుస్తుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా రైల్వే శాఖ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎపిటిపిసి కార్యాలయాన్ని ఎమ్మెల్యే శిరీష సందర్శన



విశాలాంధ్ర-పలాస : ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు ఆహ్వానం మేరకు బుధవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజయవాడ గుణదలలో గల కార్యాలయంను సందర్శించారు. ఈసందర్భంగా గౌతు శిరీషకు ఏపీటిపిసి చైర్మన్ వజ్జబాబురావుతో పాటు మేనేజర్‌లు, జనరల్ మేనేజర్‌లు మరియు ఆఫీస్ సిబ్బంది స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. కార్పొరేషన్ స్థితిగతులను ఎమ్మెల్యే శిరీష కు తెలిపారు. గత ప్రభుత్వం విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో 10 కోట్ల రూపాయలు కార్పొరేషన్ నుంచి వాడుకోవడం జరిగిందని ఆ ప్రభుత్వం ఉన్నంత వరకు కార్పొరేషన్ బకాయి చెల్లించలేదని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి కాముకుడని కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఏపీఐఐసీతో సంప్రదించి కొద్ది రోజులలో ఆ పది కోట్లు రూపాయలు జమ చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

వనభోజనాలు అంటే ప్రకృతిని ఆరాధించడమే...

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

విశాలాంధ్ర-కూనవరం : కులాలకి మతాలకి అతీతంగా కార్తీక మాసం మన భోజనాల కార్యక్రమం నిర్వహించడంలో అసలు ఉద్దేశం ప్రకృతిని ఆరాధించడమేనని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ వ్యాఖ్యానించారు. బుధవారం ముల్లూరు గ్రామస్తులు ఏర్పాటుచేసిన వనభోజనాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయనను గ్రామస్తులు గౌరవంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని మనం ప్రేమిస్తే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు.కూనవరం మాజీ జెడ్పిటీ కన్యకా పరమేశ్వరి తెదేపా అరకు పార్లమెంటు బాధ్యులు ఎడవల్లిభాస్కర్ రావు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈకార్యక్రమం చెట్టుకి పుట్టకి,ఆకాశానికి సూర్యుడికి చంద్రుడికి భూమికి సకల ప్రకృతిదేవతలను సంప్రదాయంగా పూజించే సందర్భం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముల్లూరు గ్రామస్తులు తుంగలకన్నారావు సింది రాల సత్యనారాయణ అచ్చ సత్యనారాయణ శిరసానిశంకర్.పసుపులేటి సల్మాన్ రాజు. తుంగలవసంత కుమారి. చిందిరాల శ్రీదేవి. శిరసానిరాధిక. చిందిరంభాను సోమకమనీ, ఉష, బొడ్డుకాంతమ్మ తిరుపతమ్మ తుంగలనాగలక్ష్మి తుంగలశిల్ప.అంకత బేబీ. శ్రీధర్ స్వర్ణ అచ్చపద్మ లావణ్య గండికోటరాధా కల్లం లిల్లీ కూనవరం కూటురు గ్రామస్తులు కూడా పాల్గొనడం జరిగింది.

విశాలాంధ్ర శ్రీకాకుళం
పేజి : 3
గురువారం 14, నవంబర్, 2024

నర్సాపురం లేఅవుట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పద్మనాభం: పీఎం ఆవాస్ యోజన - ఎన్టీఆర్ నగరాల లేఅవుట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని, అధికారులు మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. పద్మనాభం మండలం నర్సాపురం గ్రామంలోని లేఅవుట్ ను బుధవారం ఆయన సందర్శించారు. నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. అప్రోచ్ రోడ్లు, డ్రెయిన్లు, ఇళ్ల నిర్మాణాల పనులను పరిశీలించిన ఆయన అధికారులకు పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. లక్ష్యాలకు అనుగుణంగా ఇంకా నిర్మాణాలు చేయాల్సి ఉందని, అధికారులు గుత్తేదార్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. మొత్తం లేఅవుట్లో 4,200 ఇళ్లు మంజూరు కాగా 495 ఇళ్లు పూర్తి అయ్యాయని, మిగిలినవి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ పీడీ కలెక్టర్ కు వివరించారు. స్టేజ్ అప్డేషన్ ప్రక్రియను వేగవంతం చేయటం ద్వారా లక్ష్యాలను త్వరగా చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ అవసరాలకు సరిపడా మెటీరియల్ ఉందా లేదా అనే అంశాలను అధికారులను, గుత్తేదార్లను అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. పర్యటనలో ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ పీడీ ఆళ్ల శ్రీనివాసరావు, ఈఈ, డీఈలు, ఏఈలు, లేఅవుట్ ఇన్ఛార్జిలు తదితరులు ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడుతున్న మహాయజ్ఞం

విశాలాంధ్ర- సోంపేట: సోంపేట మండలం అనంతపురం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీవేదగాయత్రి మహా యజ్ఞంలో భక్తులు పెద్దసంఖ్యలో తరలి రావడంతో అనంతపురం గ్రామం కిటకిటలాడుతుంది. పవిత్ర కార్తీకమాసంలో ఎంతో ప్రాధాన్యం గల ఏకాదశి, ద్వాదశి రోజుల్లో భక్తులు మరింత సంఖ్యలో హాజరయ్యారు. బుధవారం ద్వాదశి రోజున రాష్ట్ర బిసి సంఘం ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు,పిట్ట హేమచంద్రరావు, ఎం.చింటూ, బంజు విజయ్‌కుమార్ తదితరులు మహాయజ్ఞంలో పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో హాజరైన భక్తులకు గ్రామస్తులు భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ చేపట్టారు.

వైభవంగా వేంకటేశ్వర కళ్యాణం

విశాలాంధ్ర-సోంపేట: కార్తీక ద్వాదశి సందర్భంగా సోంపేట పట్టణంలో వెలసిన శ్రీవైభవ వెంకటేశ్వర ఆలయంలో శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం బుధవారం వైభవంగా జరిగింది. కనుల పండువగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆద్యంతం భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆలయ ప్రధాన అర్చకుడు కె.సాయిశర్మ ఎంతో కమనీయంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పొందూరు తిరుపతి ఆధ్వర్యంలో కార్తీక ఏకాదశి, ద్వాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్ని ఏర్పాట్లును కల్పించారు. ఉదయం నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై దీప దానాలు సమర్పించి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. మధ్యాహ్నం వేలాది మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం స్వామి వారిని వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ పట్టణంలో తిరువీధులు నిర్వహించారు.

ఉచిత యోగ శిక్షణ
యోగ గురువు బికే లేఖ రాజ్

విశాలాంధ్ర - ఆనందపురం: వేములవలస జీఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో మూడు రోజులు పాటు ప్రముఖ ఆయుర్వేదిక నిపుణులు, యోగా గురువు బి కే లేఖ రాజ్ ఆధ్వర్యంలో ఉచిత యోగ , ఆరోగ్య సలహాలు సూచనలపై కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారిస్ సంధ్యా రత్నప్రభ తెలిపారు. రాజస్థాన్ ప్రముఖ ఆయుర్వేద నిపుణులు లేఖ రాజ్ ఆధ్వర్యంలో యోగ ఆరోగ్య విషయాలపై పలు సలహాలు సూచనలు చేసినట్లు తెలిపారు . శు క్రవారం వరకు నిర్వహించే ఈ కార్యక్రమము ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆసక్తి కలవారు పాల్గొవాలని కోరారు.

మద్ది గ్రామంలో శ్రీసాగరదుర్గ
ఆలయ విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం మద్ది గ్రామంలో శ్రీ సాగరదుర్గ అమ్మవారి ఆలయాన్ని నూతనంగా నిర్మాణం చేసి బుధవారం ప్రాణప్రతిష్ట చేశారు. సోమవారం నుండి అమ్మవారికి పూజలు విశేష పూజలు హెూమాలు నిర్వహించారు .మంగళవారం యాగశాలలో అమ్మవారికి ప్రత్యేక హెూమం నిర్వహించడం జరిగినది. బుధవారం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. మద్ది గ్రామం నుండే కాకుండా ఇతర గ్రామాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శీను) హాజరై ప్రత్యేక పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులతో పాటు అవంతి మహేష్, ఎంపీపీ రాంబాబు ,విశాఖ జడ్పీ వైస్ చైర్మన్ ఎస్ గిరిబాబు ,ఎంపీడీవో విజయ్ కుమార్ , కోరాడ లక్ష్మణరావు, సన్యాసమ్మ సత్యనారాయణ దంపతులు, మాజీ జడ్పిటిసి కే దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

సిలంబం పోటీల్లో 'పేట' విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-నరసన్నపేట: ఇండియన్ సిలంబం(కర్రసాము) ఫెడరేషన్ ప్రథమ సౌత్ జోన్ పోటీల్లో నరసన్నపేటకు చెందిన విధ్యార్థులు ప్రతిభ కనబరచారు. ఈ నెల 10వ తేదీన గుంటూరులో నిర్వహించిన ఈ పోటీల్లో నరసన్నపేట నుండి 25మంది విధ్యార్థులు పోటీల్లో పాల్గొనగా, వీరిలో 18మంది గోల్డ్ మెడల్స్ సాధించగా, నలుగురికి సిల్వర్ మెడల్స్, ముగ్గురికి బ్రాంజ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల నుండి సుమారు 350మంది సిలంబం పోటీల్లో పాల్గొన్నారని, నరసన్నపేట టీం-2 గ్రాండ్ ఛాంపియన్‌షిప్ ద్వితీయ స్థానంలో నిలిచిందని అన్నారు. పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులు, కింజరాపు యుగంధర్, చల్లా గౌరీ రోహిత్, చల్లా రామ్ రేవంత్, బాడాన నందగోపాల్, తాళ్ళ సాజన్, ఆవాల దిలీప్‌కుమార్, లలితా ఆదిత్య, బి.భాను, ఎస్.హేమరాజశేఖర్, బి.పునీత్, వి.మితీస్, సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారులు, పట్టా జయశ్రీ, బి.మాన్విత, ఆనమ్ మనోజ్, టి.హర్ష, డి.సంతోష్‌నాయక్, పి.కార్తికేయలను తులసీ గ్రూప్ చైర్మన్, తులసి రామచంద్ర ప్రభు, జై శ్రీకృష్ణ మార్షల్ ఆర్ట్స్(సిలంబం) ఇనిస్టిట్యూట్ కోచ్, ఆవాల చిన్న, అభినందనలు తెలియచేశారు.

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వినూత్న నిరసన

- అభివృద్ధి పనులు చేయాలంటూ స్మశాన వాటికలో దీక్ష
- దీక్షకు స్పందించిన జీవిఎంసీ అధికారులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : జీవిఎంసి పరిధిలోని 22వ వార్డు ప్రజలకు చెందిన స్మశానవాటిక అభివృద్ధి పనుల చేయాలని కోరుతూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ బుధవారం స్మశాన వాటికలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 56.83 లక్షలు తో స్మశాన వాటిక అభివృద్ధి పనులను చేసే విషయంలో పక్షపాత వైఖరిని అధికారులు వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. స్మశాన రక్షణ గోడ, పునర్నిర్మాణ పనులు మొదలు పెట్టి రెండేళ్లు అయినా అతిగతి లేని దుస్థితి కి వచ్చింది అన్నారు. పీతలవానిపాలెం, శివాజీపాలెం గ్రామాలస్తులకు వార్డు ప్రజల కు స్మశానంలో మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జీవిఎంసి అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తిసుకుని వెళ్లినా నిర్లక్ష్యవహించడం వలన రెండేళ్లలో పనులు జాప్యం జరిగిందన్నారు. గత మూడు కౌన్సిల్ సమావేసాలలో ఈ సమస్య లేవనెత్తినా పట్టించుకోని అధికారులలో చలనం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై దోబూచులాడుతున్నారని విమర్శించారు. కేవలం తన పై కక్ష తో వార్డ్ ప్రజలను ఇబ్బంది పాలు చెయ్యడం అప్రజాస్వామికం అని మూర్తి యాదవ్ ఆవేదన చెందారు.

స్పందించిన జీవీఎంసీ అధికారులు:

మూర్తి యాదవ్ నిరసన దీక్షకు జీవీఎంసీ అధికారులు స్పందించారు. దీక్ష వద్దకు చేరుకొని రెండేళ్లుగా నిలిచిన పనులను 45 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. తక్షణమే యుద్ధ ప్రాతి పదికన పనులు మొదలు పెట్టడం తో పీతల మూర్తి యాదవ్ దీక్ష విరమించారు. స్మశాన వాటికలోని దీక్ష వద్ద కు జీవీఎంసీ జోన్-3 కమీషనర్ శివప్రసాద్, ఈ ఈ గంగాధర్రావు, డి ఇ పద్మావతి, ఎ ఇ అప్పలనాయుడు పనులు త్వరగతిన పూర్తి చేస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 416వ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో స్వామి వారి 416వ జయంతి ఉత్సవాలు జరిగాయి. స్వామి వారికి పంచామృత అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ భూత భవిష్యత్ వర్తమాన వ్యవహారాలు ఎలా ఉండ్బోతుందో కుల మత వర్గ వర్ణ లకు అతీతంగా సమ సమాజ నిర్మాణానికి అవసరమైన అన్ని కూలంకషంగా అధ్యయనం చేసి తన కాలజ్ఞానంలో పొంది పర్చిన మహా జ్ఞాని సంఘసంస్కర్త విశ్వ గురువు శ్రీ శ్రీ శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారు అని నేడు అయన చెప్పిన మాటలు అన్ని జరుగుచున్నయని కొనియాడారు. ఆలయ ధర్మకర్త ముద్దు ర్తి శ్రీ రామ మూర్తి, కణితి అప్పలరాజు, ముద్దు ర్తి అప్పల రాజు, ద్వారపూడి గురునాథ్, ముద్ధర్తి రాము, యంపాద అప్పల రెడ్డి, కొమ్మాజు హరిశ్రీ, విశ్వనాథ్ గుప్తా ,మాలతీ దంపతులు స్వామి వారికి పూజ బెంచి ఐరన్ విరాళంగా అందజేశారు.